పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ : కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వం కొండంత భరోసా కల్పింస్తుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఏపల్లి, కొండ మల్లేపల్లి, నేరేడుగొమ్ము మండలాలకు చెందిన 50మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. మహిళా సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ పెద్ద పీట వేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నట్లు ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీ బాలూనాయక్, కేసాని లింగారెడ్డి, వల్లపురెడ్డి, పస్నూరి యుగంధర్‌రెడ్డి, లోకసాని తిరుపతయ్య, అర్వపల్లి నర్సింహ, ఆరెకంటి రాములు, కాసర్ల వెంకటయ్య పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

చందంపేట : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని బొల్లారంపట్టి గ్రామంలో రూ.12లక్షలతో నిర్మించిన పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రారంభ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవ చింతన ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, టీవీఎస్.రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నాయిని సుధీర్‌రెడ్డి, యాసాని రాజవర్ధన్‌రెడ్డి, పస్నూరి యుగేందర్‌రెడ్డి, రమావత్ మోహన్‌కృష్ణ,



చందంపేట : పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

సర్పంచ్ పార్వతిమకట్‌లాల్, నేనావత్ లాల్‌సింగ్, బొడ్డికూర మహాలక్ష్మయ్య, శవ్వ నారాయణ, నేనావత్ చంద్రబాబు, పంతునాయక్, నేనావత్ రమేశ్‌నాయక్, గోవర్ధన్ పాల్గొన్నారు.

లచ్చిరాం నాయక్ ఆశయ సాధనకు కృషి చేయాలి

● ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : గిరిజనుల ఆరాధ్య దైవం, బంజారాసేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు దివంగత నేత ఆంగోతు లచ్చిరాం నాయక్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉమ్మడి నల్లగొండ ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మండలంలోని రంగుండ్ల తండాలోని లచ్చిరాం నాయక్ సాద్ మటంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రాములు నాయక్, ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, జెడ్పీటీసీ ఆంగోతు సూర్యబాషా నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆవుల పురుషోత్తం యాదవ్,



రంగుండ్లలో లచ్చిరాంనాయక్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

గాలి రవికుమార్ గౌడ్, కేవీ రామారావు, అల్లి పెద్దిరాజు, రాజశేఖర్‌రెడ్డి, కోట్యా నాయక్, నడ్డి లింగయ్య, సయ్యద్‌మియా, రామకృష్ణ నాయక్, బుర్రి రాంరెడ్డి, అంజద్‌ఖాన్, మగ్బుల్, పగడాల సైదులు పాల్గొన్నారు.

గిరిజన ఆరాధ్య దైవం లచ్చిరాం నాయక్



హాలియాలో లచ్చిరాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కుందూరు జైవీర్‌రెడ్డి

హాలియా : ఈ ప్రాంత గిరిజనులకు ఆరాధ్య దైవం ఆంగోతు లచ్చిరాం నాయక్ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హాలియా పట్టణంలో లచ్చిరాం సాద్ 7వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుందూరు జైవీర్‌రెడ్డి లచ్చిరాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. గిరిజనుల జాతి కోసం, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి లచ్చిరాం నాయక్ అనేక సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు సపావత్ పాండునాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మేరావత్ మునినాయక్, పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్, గిరిజన ప్రజా సమాఖ్య ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాకునాయక్, నాయకులు నాగేందర్ నాయక్, మోతీలాల్, దత్తునాయక్, శివకుమార్, రెడ్యా నాయక్, ప్రదీప్, అశోక్ నాయక్, శ్రీను నాయక్, మునినాయక్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరిక



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

మిర్యాలగూడ : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేక మంది బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఎమ్మెల్సీ కోటిరెడ్డిలు అన్నారు. ఆదివారం మాడ్గులపల్లి మండలం చిరుమర్తి గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ శ్రీశైలంతోపాటు నలుగురు వార్డు సభ్యులు, మాజీ ఉప సర్పంచ్‌తో సహా సుమారు 300మంది ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరగా వారు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని పథకాలను రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తూ రాష్ట్రాన్ని నంబర్ 1గా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ, మాడ్గులపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, ఎంపీపీ సలహాదారు పోకల రాజు, పీఏసీఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, సర్పంచ్‌లు పోరెడ్డి కోటిరెడ్డి, అలుగుబెల్లి గోవింద రెడ్డి, మారుతి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ యాతం కళింగరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మిర్యాలగూడ : దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే భాస్కర్‌రావు తెలిపారు. మండలంలోని కొత్తపేట గ్రామంలో శ్రీ శీతల పరమేశ్వరి, శ్రీకోదండరామసీతాలక్ష్మణ అభయాంజనేయ, గణపతి శిఖర కీర్తి ధ్వజ స్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో, చిల్లాపురం గ్రామంలో నిర్మించనున్న శ్రీశ్రీశ్రీ సీతారామలక్ష్మణ దేవాలయ నిర్మాణం భూమి పూజలో ఆదివారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పులి జగదీశ్, మండల పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి సైదులుయాదవ్, నాయకులు ప్రసాద్, లక్ష్మీదేవమ్మసాయన్న, మల్లికంటి అనూషరేణుబాబు, చౌగాని భిక్షంగౌడ్, బోగబోయిన రాజు, విక్టర్, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, సూరే ఎల్లయ్య, లక్ష్మీనారాయణ, శేఖర్, చింతల వెంకటేశ్వర్లు, కామిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ వివాహానికి 'శ్రీ రామకల్యాణ కానుక'

వేములపల్లి : గ్రామంలో పేదింటి ఆడబిడ్డ వివాహ సమయంలో తల్లిదండ్రులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకుగాను తను శ్రీరామకల్యాణలక్ష్మి కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎంపీటీసీ నంద్యాల శ్రీరాంరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రావులపెంట గ్రామంలో శ్రీరామ కల్యాణలక్ష్మి కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా పేదింటి ఆడబిడ్డ వివాహ సమయంలో చీర, రూ.10వేల విలువ గల వంట సామగ్రిని అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తరి సైదులు, నాయకులు చంద్రయ్య, నాగిరెడ్డి, సంజీవచారి, భిక్షం, వెంకన్న, వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, జగన్, రాము, సైదులు, నాగేందర్, సైదులు, శాస్త్రి పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీటీసీ

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

పెద్దవూర : మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో ఆదివారం బొడ్రాయి ప్రతిష్ఠాప కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం దేశగురువు గుర్రంపై స్వారీ చేస్తూ గ్రామం చుట్టూ ధాన్యంతో పాలిపోశారు. ఆదివారం వేకువజామున బొడ్రాయి అడుగుభాగంలో భక్తులు నవధాన్యాలు, పంచలోహాలు వేసి పూజించారు. గ్రామస్తుల సమక్షంలో మంత్రోచ్ఛరణలతో బొడ్రాయిని ప్రతిష్ఠించారు. అనంతరం గ్రామస్తులు బొడ్రాయి వద్ద గొర్రె పొట్టేల్లు, మేకపోతులను బలి ఇచ్చి మొక్కు తీర్చుకున్నారు.

గుత్తా ప్రత్యేక పూజలు

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆదివారం తమ్మడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బొడ్రాయి ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామ, లక్ష్మణ సమేత అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని



పెద్దవూర : తమ్మడపల్లిలో పూజలు నిర్వహిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, సాగర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కర్ణ అనూషశరత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, లింగారెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంపటి శంకరయ్య, గురువారెడ్డి, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులను అడ్డుకోవడం తగదు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని సుందర్ నగర్, వినోభానగర కాలనీలకు ప్రజలు వెళ్లేందుకు ప్రధాన డ్రెయినేజీ కాల్వపై నిర్మాణమవుతున్న బ్రిడ్జిని కొంత మంది ప్రతి పక్ష నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అడ్డుకోవడం తగదని రెండు కాలనీల ప్రజలు అన్నారు. ఆదివారం రెండు కాలనీల మధ్య నిర్మాణమవుతున్న బ్రిడ్జి వద్ద ఎరుకల హక్కుల పోరాట సమితి, వడ్డెర హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రతి పక్షాల వైఖరిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేసిన అనంతరం వారు మాట్లాడారు. 15 ఏళ్లుగా బ్రిడ్జి నిర్మాణం కోసం రెండు కాలనీల ప్రజలు అనేక సార్లు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించారని ఇటీవల ప్రభుత్వం, పాలకులు తమ సమస్యలను తీర్చేందుకు బ్రిడ్జి నిర్మిస్తుంటే కొంత మంది ప్రతి పక్ష పార్టీ నాయకులు బ్రిడ్జిని అడ్డుకుని తమను ఇబ్బందులకు



ప్రతి పక్ష నాయకుల తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు

గురి చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు వార్డుల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారికి తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు వజ్రగిరి అంజయ్య, కె.సి. మారయ్య, వెంకన్న, శ్రీను, గంగయ్య తదితరులున్నారు.

దేవాలయ నిర్మాణానికి దాతల విరాళం

గుర్రంపోడు : మండలంలోని చామలేడు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కేవీఆర్ సంస్థ అధినేత, బొల్లారం గ్రామానికి చెందిన వెల్లపూరి కరుణాకర్ రావు ఆదివారం రూ.1,01,116 విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. శివాలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గాలి సరితా రవికుమార్, బీఆర్ఎస్ నాయకులు పానుగోటి నర్సింహ్మారావు, ఎంపీటీసీ దోటి చంద్రమౌళి, సర్పంచ్ చాడ చక్రవర్తి, బీఆర్ఎస్ నాయకులు గుండెబోయిన కిరణ్‌కుమార్, మస్రత్ సయ్యద్‌మియా, వెల్లపూరి రాంబాబు రావు, పగిళ్ల రమేష్, కట్ట సురేష్, చామలేడు గ్రామస్తులు పాల్గొన్నారు.

పల్లిపహాడ్, తానేదార్‌పల్లిలో..

పల్లిపహాడ్, తానేదార్‌పల్లి గ్రామాల్లో దేవాలయల నిర్మాణానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్ యాదవ్ ఆదివారం ఆయా దేవాలయాల్లో జరిగిన కార్యక్రమాల్లో రూ.75వేల చొప్పున విరాలం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గాలి సరితా రవికుమార్, సర్పంచ్ బొల్లు శ్రీనివాస్‌రెడ్డి, హరికృష్ణ, సయ్యద్‌మియా, రావుల సైదులు గౌడ్, జాల యాదయ్య పాల్గొన్నారు.



చామలేడులో విరాళం చెక్కు అందిస్తున్న వెల్లపూరి కరుణాకర్ రావు

బాధిత కుటుంబానికి పరామర్శ

త్రిపురారం : మండలంలోని అల్వాల పాడ్ గ్రామ పంచాయతీకి చెందిన చెవుల వెంకటమ్మ శనివారం పొలాల వద్ద ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతిచెందింది. దీంతో ఆదివారం గిరిజన అభివృద్ధి సహకార సంస్థ(ట్రికార్) చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డిలు మృతురాలు వెంకటమ్మ ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రమాదం జరిగిన వివరాలను తెలుసుకొని కుటుంబ సభ్యులను



నివాళులర్పిస్తున్న రాంచందర్ నాయక్, మర్ల చంద్రా రెడ్డి

పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్, సర్పంచ్ రామయ్య, వెంకన్న, వెంకట్ రెడ్డి, నగేష్, మట్టయ్య, సైదా నాయక్, రాంబాబు, వెంకన్న, సైదులు ఉన్నారు.

ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

నల్లగొండ : ఉస్మానియా యూనివర్సిటీలో ఈ నెల 14న జరిగే ఆమ్ ఆద్మీ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కన్వీనర్ డాక్టర్ అన్సారి కోరారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సమ్మేళనానికి తెలంగాణ ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే సోమనాథ్ భారతి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, శోభన్ బాబు పార్లమెంట్ కన్వీనర్ మహమ్మద్ అఫ్జల్, నరేష్ కుతుబుద్దీన్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు సేవ చేయడం గొప్ప వరం

హాలియా : నిరుపేదలకు సేవ చేయడం గొప్ప వరంలాంటిందని మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు వర్ర వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్, హాలియా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్ అన్నారు. ప్రముఖ న్యాయవాది దర్శనం నర్సింహ్మ పుట్టినరోజు వేడుకల సందర్భంగా పీఆర్‌టీయూ నాయకులు మందా సైదులురావు గౌతమ్ సహకారంతో ఆదివారం పట్టణంలోని ఇందిరమ్మ చౌరస్తలోనిరుపేద చర్మకాలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ మాజీ అధ్యక్షుడు వాసుదేవుల పుల్లారెడ్డి, అనుముల మండల అధ్యక్షుడు రవి, ప్రధాన కార్యదర్శి మధు, మాజీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, తిరుమలగిరి మండల అధ్యక్షుడు పరుశురాంగౌడ్,



హాలియాలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న నేతలు

తెలంగాణ మలిదశ ఉద్యమ జేఏసీ మాజీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, రమణయ్య, కృష్ణయ్య, ముత్తయ్య, రమణయ్య, ముత్యాలమ్మ పాల్గొన్నారు.

నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

త్రిపురారం : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను నేడు (సోమవారం) స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ కేసీ ప్రమీల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులందరూ ఉదయం 10గంటల వరకు తహసీల్దార్ కార్యాలయానికి రావాలని పేర్కొన్నారు.

యువ సంఘర్షణ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి

వేములపల్లి : నేడు హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే యువ సంఘర్షణ సభకు నిరుద్యోగ యువత భారీగా తరలి రావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ ఉద్యోగాల కల్పనలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. పోటీ పరీక్ష పేపర్లను లీక్ చేసి నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం ఆటలాడుకుంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో నిరుద్యోగులు బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్



మాట్లాడుతున్న మాలి కాంతారెడ్డి

చిరుమర్రి కృష్ణయ్య, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, నాయకులు వెంకన్న, ఎస్‌కె.హాజీ, వినోద్, నాగేష్, సైదులు, వెంకన్న, గురవయ్య, పెదమాంచంటి పాల్గొన్నారు.

తెలంగాణ భరోసా సభకు తరలిన నాయకులు

మాడుగులపల్లి : హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో బీఎస్పీ (బహుజన సమాజ్ పార్టీ) రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ భరోసా సభ నిర్వహించారు. ఉమ్మడి వేములపల్లి మండలం నుంచి ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. బహుజన రాజ్యం బీఎస్పీతోనే సాధ్యమని పేర్కొన్నారు. సభకు వెళ్లిన వారిలో బీఎస్పీనియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పుట్టల దినేష్, కుక్కముడి శ్రీనివాస్, ఇంద్రవల్లి సైదులు, కొండ భరత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావాన్ని అలవర్చుకోవాలి



ఎమ్మెల్సీ కోటిరెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న మొండికత్తి అశోక్

త్రిపురారం : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండి భక్తిభావం అలవర్చుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మండలంలోని బొర్రాయిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో వెలసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణం అనంతరం ఆదివారం స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో పూజారుల సమక్షంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రాస్తులు సమష్టి కృషితో గ్రామాల్లోని ఆలయాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం మొండి కత్తి అశోక్, మొండికత్తి సైదులు ఎమ్మెల్సీ కోటి రెడ్డికి శాలువా కప్పి గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు ధనావత్ బారతీ, గాలి రవి కుమార్, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, భారత్ రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి కుమార్, అనంత రెడ్డి, మొండికత్తి సైదమ్మ, మొండికత్తి సైదులు,మొండికత్తి శేకర్‌లు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న వైస్ ఎంపీపీ గోవర్ధని

వేములపల్లి : రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని వేగవంతం చేయాలని వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించి రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకోని మాట్లాడారు. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళనలకు గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే తడిసిన ధాన్యానికి సైతం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. లారీల కొరతతో ధాన్యం ఎగుమతికి ఇబ్బందిగా మారిందని అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సోమయ్య, సత్తిరెడ్డి, ఎస్‌కె.జానిమియా, నరసింహ, భిక్షం, సైదమ్మ, వెంకటేశ్వర్లు, రామకృష్ణ పాల్గొన్నారు.

13 నుంచి భక్తాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాలు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని తులసీనగర్ భక్తాంజనేయస్వామి ఆలయంలో ఈ నెల 13 నుంచి వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ నేలపట్ల రమేష్, మేనేజర్ రుద్ర వెంకటేశం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 15వ తేదీ వరకు శ్రీ హనుమాన్ జయంతి, శ్రీ సత్యనారాయణ స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షుడిగా దుర్గయ్య

పెద్దవూర : బీఆర్‌టీయూ వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని ఊట్లపల్లి గ్రామానికి చెందిన వీఏఓ చిలుముల దుర్గయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం మిర్యాలగూడెంలో నిర్వహించిన వీఓఏల సంఘం మండలాల అధ్యక్షుల సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంజన్న సమక్షంలో ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన దుర్గయ్య మాట్లాడుతూ వీఓఏల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు.



వీఓఏలు ఇరవై రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

క్లుప్తంగా

గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

మాడుగులపల్లి : గీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని బీఆర్ఎస్ మండల నాయకుడు, వేములపల్లి పీఏసీఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. రైతు బీమా తరహాలో గీత కార్మికులకూ ప్రభుత్వం బీమా అమలు చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. కల్లు గీసే క్రమంలో కార్మికులు ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోతే బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల బీమా సాయం అందుతుందని తెలిపారు. గీత కార్మికుల సంక్షేమం కోసం రూ. 100 కోట్లతో ప్రత్యేక పథకం ఏర్పాటుకు సీఎం కేసీఆర్ నిధులు కేటాయించడం హర్షనీయమన్నారు. చెట్ల రకం పన్ను, గత బకాయిలు పూర్తిగా మాఫీ చేస్తామని ప్రకటించడం స్వాగతిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, పలువురు గ్రామశాఖ నాయకులు పాల్గొన్నారు.

సీఐని కలిసిన ఏఐఎస్ఎస్‌డీ సభ్యులు

దేవరకొండ : దేవరకొండ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ శంకర్‌ను ఆదివారం ఆలిండియా సమతా సైనిక్‌దళ్ సభ్యులు దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ శంకర్‌కు వారు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలిండియా సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి ప్రతినెలా ఎస్సీ, ఎస్టీ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. సీఐని కలిసిన వారిలో యాదగిరి, ఆంజనేయులు, సతీష్, గిరి పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం



భక్తులకు అన్నదానం చేస్తున్న బీఆర్ఎస్ అధ్యక్షుడు బహునూతుల నరేందర్

త్రిపురారం : మండలంలోని బొర్రాయి పాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణం పాలకమండలి సభ్యులు, గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో భక్తులకు త్రిపురారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బహునూతుల నరేందర్, బొర్రాయి పాలెం ఎంపీటీసీ బమునూతుల రమాదేవిలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి కల్యాణ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి వడ్డిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బిట్టు నర్సయ్య, సర్పంచ్ కలకొండ వెంకటమ్మ సైదులు, వెంకన్న, రామయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నివాళులర్పిస్తున్న నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ : పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన పనుగొండ్ల వెంకన్న శనివారం సాయంత్ర దామరచర్లలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆదివారం ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ స్థానిక ఏరియా ఆస్పత్రిలో వెంకన్న మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేసి ఓదార్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, ఎండీ.ఖాదర్, జెర్రిపోతుల రాములుగౌడ్ తదితరలు పాల్గొన్నారు.

ఘనంగా మధనాచారి జయంతి

మిర్యాలగూడ అర్బన్ : విశ్వకర్మ కార్పెంటర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కీర్తిశేషులు అన్నభీమోజు మధనాచారి 85వ జయంతి వేడుకలను ఆ సంఘం కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిరుపేద కార్పెంటర్ కుటుంబాలకు కుట్టుమిషన్లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దేవులపల్లి అశోక్‌చారి, ప్రధానకార్యదర్శి కొప్పోజు వెంకటాచారి, నాయకులు వెంకన్న, రామాచారి, గిరిచారి, చంటి, నరసింహాచారి, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

నల్లగొండ టూటౌన్ : స్విమ్మింగ్ పూల్‌కు వచ్చే వారు చర్మవ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ జయకుమార్ అన్నారు. జిల్లా క్రీడా సాధికారిత సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి మక్బూల్ అహ్మద్, ఆర్ కిరణ్ కుమార్, నజీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.